



మెట్టుగడ్డ కల్వర్టుపై గుంతలు పడిన రోడ్డు



దామరగిద్ద అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో కోతకు గురైన రోడ్డు

గుంతల మయంగా రోడ్లు

← బురదమయంగా పిడెంపల్లి మట్టి రోడ్డు

మండలంలోని ఇటీవల కురిసిన భారీవర్షాలకు ప్రధాన రహదారులపై నీళ్లు నిల్వడం, కల్వర్టుల సమీపంలో నీళ్లురోడ్డుపై పారడం, వంటి కారణాలతో రోడ్డు కోతకు గురై గుంతలు ఏర్పడ్డాయి. ప్రధానంగా మండల కేంద్రంలోని ఎల్లమ్మ వాగు పొంగి పొర్లడంతో కుంట నీళ్లు అంబేడ్కర్ చౌరస్తా సమీపంలో రోడ్డుపై పారి రోడ్డు కోతకు గురైంది. పిడింపల్లి, లింగారెడ్డిపల్లి మట్టిరోడ్లు బురదయమంగా మారాయి. కంసాన్‌పల్లి, వత్తుగండ్ల గ్రామాల్లోని పంట పొలాల్లో గుట్టలపైనుంచి వచ్చిన నీటితో లోతట్టు పంట పొలాల్లో కట్టలు తెగి ఇసుక మేటలు వేశాయి. ఏడు గ్రామాల్లో ఇళ్లు కూలి నష్టం వాటిల్లింది.

– దామరగిద్ద

అసంబద్ధ జీవన విధానాలతోనే రోగాలు



మాట్లాడుతున్న రాంకిషన్

నారాయణపేట రూరల్: నోటికి రుచిని అందించే ఆహారాలను తీసుకుంటూ.. అసంబద్ధ జీవన విధానాలను అనుసరించడం వల్లనే రోగాల భారిన పడుతున్నట్లు పేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రాంకిషన్ అన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గుండా రాజేందర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 14న జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రకృతి ఆరోగ్యం అవగాహన సదస్సు విజయవంతం చేయాలని కోరారు. రైతులు పండించే పంటలు, భూమి లోని లవణాలు ఎంతో ముఖ్యమని, ఉడకపెట్టిన ఆహారాల కంటే పచ్చివి తినడం వల్ల శరీరానికి ఎంతో ఉపయోగమన్నారు. చిరుధాన్యాలు, ప్రకృతిలో లభించే ఆకులు అలమలతో ఎన్నో రకాల రోగాలను దూరం చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 14న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్థానిక ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ప్రకృతి ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, నిమ్స్ డైరెక్టర్ దాసరి ప్రసాద రావు, ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ కే వై రామచంద్ర, డాక్టర్ పద్మ, డాక్టర్ విజయ్, గున్న రాజేందర్ రెడ్డి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. డాక్టర్ నరసింహారావు సగరి, యశ్వంత్,డాక్టర్ మల్లికార్జున్ ప్రభాకర్ రెడ్డి, హరి నారాయణ బట్టడ్, సుదర్శన్ రెడ్డి, చంద్రకళ, సురేష్, రవికుమార్ గౌడ్, వెంకోబా, ఆత్మారాం, రామ్ చరణ్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

అంగన్‌వాడీలో పోషణ్ అభియాన్



ఊట్కూరు: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ ప్రతి నెల అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు బరువు, ఎత్తులు చూడడం జరుగుతుందని దాన్ని ఆధారంగా పిల్లలు వయస్సుకు తగిన బరువు, ఎత్తు ఉన్నట్లు గుర్తిస్తారని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది విజయ్‌కుమార్, గోవిందమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పార్వతమ్మ, జ్యోతి, సావిత్రమ్మ, హర్ష, పర్వీన్ పాల్గొన్నారు.

రూరల్ ఎస్ఐగా రాముడు

నారాయణపేట: రూరల్ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్ఐగా రాముడు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వనపర్తి జిల్లా ఇంటిలిజెన్స్ ఎస్ఐగా విధులు నిర్వర్తించి బదిలీపై పేటరూరల్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ప్రస్తుతం ఉన్న ఎస్ఐ కృష్ణదేవ్ లాంగ్ లీవ్‌లో వెళ్లారు. బుధవారం ఎస్పీ యోగేష్ గౌతమ్‌ను నూతన ఎస్ఐ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపి పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు పరిరక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మరికల్: ఇటీవల కురిసిన భారీవర్షాలతో గ్రామంలో దోమల బెడదను నివారించేందుకు బుధవారం పంచాయతీ సిబ్బంది దోమల మందు పిచికారి చేయించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతివాడలో దోమల మందును పిచికారి చేయిస్తున్నామని కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా ప్రజలు ఇళ్ల పరిసరాల చుట్టూ నీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

విద్యా కమిషన్ ఏర్పాటు హర్షణీయం

మద్దూరు: రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చే విధంగా విద్యా కమిషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని పీఆర్టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, నాయకులు కే. శ్రీనివాస్, పల్లె వెంకట్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఈ ప్రభుత్వం అవసరమైన చర్య లు చేపట్టడం సంతోషకరమని పేర్కొన్నారు.

ఆక్రమణకు గురైన కాల్వల పూడికతీత పనులు

మరికల్: ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆక్రమణకు గురైన గొలుసు కట్టు కాల్వల పూడికతీత పనులను బుధవారం ప్రారంభించారు. నారాయణపేట రోడ్డు పక్కన ఉన్న కనకల్ చెరువుకు వస్తున్నపాటు కాల్వలు అక్రమణకు గురికావడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వరదనీరు రోడ్డుపైకి రావడంతో విషయాన్ని పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో పేట రోడ్డు పక్క నుంచి కనకల్ చెరువు వరకు వెళ్లే కాల్వల పూడికతీత పనులు చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్ రెడ్డి, వీరన్న, హరీష్, రామకృష్ణ, రాజు, రాములు, సత్యన్న పాల్గొన్నారు.

'గండికి శాశ్వత పరిష్కారం చూపండి'

నర్వ: ఇటీవల కురిసిన వర్షానికి మండలంలోని ఉండేకోడ్ శివారులోని సంగంబండ కెనాల్ గండి పడిందని రైతులు వాపోతున్నారు. ప్రతి ఏటా వర్షకాలంలో వచ్చే ఉధృతికి ఈ కెనాల్ గండి పడుతుందన్నారు. గత ఏడాది గండి పడితే రైతులు పరస్పర సహకారంతో పూడ్చుకున్నామన్నారు. ప్రస్తుతం కెనాల్‌కు మళ్లీ గండి పడడంతో పంటలకు నీరు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యను ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ అధికారులు సందర్శించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

బాల్యవివాహాలను అరికట్టాలి



కృష్ణాలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

మాగనూర్(కృష్ణా): బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం డీహెచ్ఈడబ్ల్యూ అధికారి అనిత అన్నారు. బుధవారం కృష్ణా మండల పరిధిలోని హిందుపూర్ కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు.. ఆమె మాట్లాడుతూ.. బాల్యవివాహాలు, డ్రగ్స్ నిర్మూలన, ఈవ్ టీజింగ్, మహిళలపై జరుగుతున్న దాడులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ అధికారి రేణుక, ఎస్ఓ శాలిని, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

మరికల్: బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆర్థిక నిపుణుడు విజయ్‌కుమార్ అన్నారు. అబ్బాయిలతోపాటు అమ్మాయిలను చదివించి సమాన అవకాశాలు కల్పించి వారిని ఉన్నత శిఖరాలు చేరుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. బాల్యవివాహాలు నిర్మూలించే విధంగా ప్రతి ఒక్కరూ పాటు పడాలన్నారు. శిశు సంక్షేమశాఖ ద్వారా నిర్వహిస్తున్న వివిధ పథకాలైన చైల్డ్ లైన్‌పై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి



మాగనూర్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ఊట్కూరు: సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని ఎస్ఐ కృష్ణం రాజు అన్నారు. బుధవారం పెద్దజట్రం పాఠశాలలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్‌లో వివిధ రకాల లింకులు పంపించినచో వాటిపై జాగ్రత్తగా ఉండాలని, ఎవరైనా అడిగితే ఓటీపీలు చెప్పొద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి మోసపూరిత కారణాలు చెబుతూ వివిధ రకాల సమాచారం అడిగితే ఇవ్వొద్దని ఆయన విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలపై ఇంట్లో తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన కల్పించాలని వారికి సూచించారు. పోలీస్ సిబ్బంది రాజనర్సింహాగౌడ్, బషీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాగనూర్(కృష్ణా): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐలు, పి.అశోక్‌బాబు, ఎస్ఐ నవీద్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని హిందుపూర్‌లో కస్తుర్బాగాంధీ బాలికల పాఠశాల విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. సైబర్‌నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెడ్‌కానిస్టేబుల్స్ చంద్రశేఖర్, వెంకట్‌రాంరెడ్డి, ఉమేష్‌గౌడ్, నీలయ్యగౌడ్, నర్సింహ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకే షీటీంలు



అవగాహన కల్పిస్తున్న షీటీం పోలీసులు

నారాయణపేట: ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా కేంద్రంలోని కూరగాయాల మార్కెట్‌లో షీటీం పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కూరగాయలు అమ్మే మహిళలకు, కూరగాయలు కొనడానికి వచ్చిన ప్రజలకు షీ టీం నిర్వహించే విధులపై, సైబర్ నేరాలు, కూరగాయల మార్కెట్లో జరిగే నేరాలు, అమ్మాయిలు వేధింపులకు గురైతే వెంటనే షీటీం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఫోన్ నంబర్‌కు 8712670398కు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో షీటీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ నిధులపై వివరాల సేకరణ



గురువలింగంపల్లిలో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

మాగనూర్: మండలంలోని గురువలింగంపల్లి, నేరడగం గ్రామాల్లో స్టేట్ ఫైనాన్స్ కమిషన్ శాంపిల్ స్టడీ ఆన్ పీఆర్ఐలో భాగంగా గ్రామ పంచాయతీ నిధుల వినియోగంపై బుధవారం తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ టీం సూపర్‌వైజర్ నర్సయ్య మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ, ఎస్ఎఫ్‌సీ 15వ ఆర్థిక సంఘం నిధుల వివరాలు సేకరించామని తెలిపారు. అదేవిధంగా ఆయా గ్రామాల్లోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం నుంచి అందే సేవలపై వివరాలను సేకరించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మల్లేష్‌యాదవ్, అర్జున్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



చెక్కు అందజేస్తున్న తిరుపతిరెడ్డి

మద్దూరు: కొత్తపల్లి మండలంలోని ఎక్కమేడ్‌లో గోడ కూలి మృతిచెందిన హన్మమ్మ, అంజిలమ్మ కుటుంబానికి కొడంగల్ కాంగ్రెస్ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, కడా అధికారి వెంకట్‌రెడ్డితో కలిసి రూ.10లక్షల చెక్కును బుధవారం అందజేశారు. ఎక్కమేడ్ గ్రామానికి విచ్చేసి కూలిన ఇంటిని పరిశీలించారు. ఈ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్నివిధాలుగా అదుకుంటామని హన్మమ్మ కొడుకు అంజప్పకు భరోసా ఇచ్చారు. సీఎం సహాయ నిధి నుంచి ఒక్కొక్కరికి రూ. 5లక్షల చొప్పున అందజేసినట్లు కడా అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు. అనంతరం లింగల్‌చేడ్‌లోని పెద్దవాగుపై నిర్మాణం చేపట్టినా చెక్‌డ్యాం వద్దకు వెళ్లి జలాలకు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ, కాంగ్రెస్ నాయకులు మహేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, రమేష్‌రెడ్డి, చెన్నప్ప, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజు, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు మంజూరు చేస్తాం



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందిస్తున్న ఆశాకార్యకర్తలు

మక్తల్: భారీ వర్షాలతో ఇళ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలకు పక్కా గృహాలు మంజూరు చేస్తామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం పట్టణంలోని కేశవనగర్‌లో కూలిపోయిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిగా కూలిపోయిన ఇళ్లకు, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ల కుటుంబాలకు నష్టపరిహారం అందించాలని సూచించారు. బాధిత కుటుంబాలకు ఇళ్ల మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

ఆశావర్కర్ కుటుంబాన్ని ఆదుకోవాలి..

మండలంలోని జక్లేర్‌లో మృతిచెందిన ఆశావర్కర్ లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సీఐటీయూ సహాయ కార్యదర్శి గోవిందురాజ్, ఆశావర్కర్లు కోరుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. ఆశావర్కర్లు పని ఒత్తిడితో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారికి సరైన వేతలు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, తహసీల్దార్ సతీష్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు రవికుమార్, కౌన్సిలర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై కళాజాత



ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రం గ్రామపంచాయతీ వద్ద బుధవారం హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు బుధవారం మాట పాట ఆటల ద్వారా అవగాహన కల్పించారు. పాటలు పాడుతూ పల్లె సుద్దుల ద్వారా హెచ్ఐవీ 4 రకాలుగా సోకుతుందని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. హెచ్ఐవీ సోకిన వ్యక్తి నుంచి రక్తం తీసుకోవద్దని, వారికి ఇచ్చిన సిరంజీలను వాడకూడదని, హెచ్ఐవీ సోకిన వారితో లైంగిక సంబంధం పెట్టుకోవడంతో హెచ్ఐవీ సోకుతుందని తెలిపారు. కళాకారులు ఏకె నర్సింహ, రవిశంకర్, యాదగిరి, చెన్నయ్య, బాలీశ్వరి, పంచాయతీ కార్యదర్శి భవిత, ఏఎన్ఎం అనిత పాల్గొన్నారు.

నూతన చట్టాలపై అవగాహన



మాగనూర్: షెల్టర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతన చట్టాలపై ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది డి. దత్తాత్రేయ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడుకి స్వేచ్ఛ స్వాతంత్రం సమానత్వం తగిన గౌరవంతో కూడిన బతికే హక్కులను భారత రాజ్యాంగం కల్పించిందని అన్నారు. చిన్నపిల్లలపై లైంగిక నేరాల నిరోధక చట్టం ఫోక్సో గురించి మహిళా చట్టాలు, మహిళల హక్కులు, పనిచేసే చోట లైంగిక వేధింపులు వంటి చట్టాలపై అవగహన కల్పించారు. సూర్యప్రకాష్, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, రేణుక, దేవి రమేష్, గుండేరావ్, ప్రదీప్, బాలరాజ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దాడి సరికాదు..

నర్వ: వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీశ్వర్‌రెడ్డి, పువ్వాడ అజయ్‌ల కాన్వాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ యువజన నాయకులు డీకే జనార్దన్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఉండి వరద బాధితులకు సాయం చేయకుండా బీఆర్ఎస్‌పై బురద జల్లడం ఎంత వరకు సమంజసమన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు

నారాయణపేట: 2024–2025 స్కాలర్షిప్ మంజూరుకోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి రషీద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ డిసెంబర్ 12వరకు మైనార్టీస్ విద్యార్థులు చేసుకొవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ్, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఈ పాస్ వెబ్‌సైట్ htt p://te a nfa nae pa-rr.c-ff.-g-o-v.i n § ద్వారా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. ఇంతేకాకుండా సంబంధిత అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ తమ కళాశాలలోని విద్యార్థులచే స్కాలర్షిప్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

నర్వ: అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఏంఐఎస్ రైసెభాను అన్నారు. బుధవారం ఉపాధ్యాయులకు యూడైస్‌లో నమోదు ఎలా చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. పాఠశాలల వసతులు, విద్యార్థుల ఫలితాలు, ఇతర వివరాలు ఎప్పటికప్పుడు నమో దు చేయాలన్నారు. తప్పకుండా ఆన్‌లైన్ నమోదు చేపట్టాలని సూచించారు. సీఆర్పీలు నర్సింహులు, రోజా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న హెచ్ఎంకు సన్మానం

మక్తల్: మండలంలోని కన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన రఘువీర్ నామోజీ ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలలో భాగంగా ఊట్కూర్ మండలం పెద్దజట్రం పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ మేరకు.. బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో సన్మానం చేసి వీడ్కోలు పలికారు. హెచ్ఎం వెంకటయ్యగౌడ్, హెచ్ఎం హన్మంతుగౌడ్, డి. వెంకటేష్, ఎల్లప్ప, నరేష్, తిరుమల, గురురాజ్ పాల్గొన్నారు.

విజ్ఞాన మేళా విజయవంతం

నారాయణపేట రూరల్: మండలంలోని కోటకొండ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో జిల్లాస్థాయి విజ్ఞాన మేళను బుధవారం నిర్వహించారు. దీనికి ఏడు పాఠశాలల నుంచి 300మంది విద్యార్థులు హాజరై వివిధ అంశాలకు సంబంధించి ప్రదర్శనలు చేపట్టారు. కార్యక్రమాన్ని జీహెచ్ఎం సునీత హాజరై ప్రారంభించి మాట్లాడారు.. అనంతరం న్యాయ నేతలు పరిశీలించి ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులను అందించారు.పాఠశాల కమిటీ సభ్యులు పి శ్రీనివాసులు, సాయి కిరణ్, కెంచె శ్రీనివాస్, హెచ్ఎం మహిపాల్ రెడ్డి, దత్తు చౌదరి, కురుమన్న, రమణ, మధుకర్ పాల్గొన్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని ఇద్దరికి గాయాలు

మాగనూర్: మండల పరిధిలోని వడ్వాట్ సమీపంలోని శివాలయం వద్ద బుధవారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న సంఘటలో ఇద్దరికి గాయాలైయ్యాయి. వివరాలిలా.. వడ్వాట్ గ్రామాకి చెందిన గుంటగారి అనిల్ మక్తల్ నుంచి వడ్వాట్‌కు ద్విచక్రవాహనంపై వస్తుండగా గుంటగారి వెంకటప్ప అనే మరో వ్యక్తి తన ద్విచక్రవాహనంపై మక్తల్ వైపునకు వెళ్తుండగా శివాలయం సమీపంలోకి రాగానే రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నట్లు తెలిపారు. ఈ ఘటనలో గాయపడిన వెంకటప్పను చికిత్స నిమిత్తం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనిల్‌ను ప్రథమచికిత్స నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



కోస్గిలో మాట్లాడుతున్న సీఐ దస్రూ నాయక్



మద్దూర్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ రాంలాల్

కోస్గి: వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రజలు శాంతియుతంగా పండుగలు నిర్వహించుకోవాలని సీఐ దస్రూ నాయక్ సూచించారు. ఈ మేరకు బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో వినాయక మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, హిందూ సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రజలతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ పట్టణంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసే గణేష్ మంటపాల వివరాలను పోలీస్‌స్టేషన్‌లో నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మెలగాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఏఎస్ఐ బాలయ్య, ఎంపీడీఓ శ్రీధర్, ట్రాన్స్‌కో ఏఈ పర్వతాలు, హైందవ సంఘాల ప్రతినిధులు, ముస్లిం సంఘం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ రాంలాల్ సూచించారు. బుధవారం మండలంలోని షాగార్డెన్‌లో తహసీల్దార్ మహేష్‌గౌడ్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి శాంతిసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే వినాయక మండపాల కోసం తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సూచించారు. వినాయక నవరాత్రులు, మిలాదున్ నబీ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, ముస్లిం మతపెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి..



వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు

నారాయణపేట: కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బుధవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రి, జిల్లా పరిధిలోని మక్తల్, కోస్గి, మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న శానిటేషన్ పేషంట్ కేర్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ కార్మికులకు ఐదునెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆస్పత్రి ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ డాక్టర్ మల్లికార్జునెకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎం.మధుసూదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సీహెచ్ కొండన్న, కార్మికులు ఎం.లక్ష్మయ్య, యాదేశ్, రాజు, రమేష్, వెంకటేష్, టి.వెంకటయ్య, ఎస్.లక్ష్మి, కవిత, సునీత, రాములమ్మ, అరుణ, చెన్నమ్మ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

మక్తల్: మండలంలోని కాట్రేవ్‌పల్లికి వెళ్లే రోడ్డు ఇరువైపులా ఉన్న ఇటుక బట్టీలకు వెళ్లే లారీలతో రోడ్డు అస్తవ్యస్తంగా తయారైందని రోడ్డుకు మరమ్మతు చేపట్టాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆయా గ్రామస్తులు, రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేసి తహసీల్దార్ సతీష్ కుమార్‌కు వినతిపత్ర అందజేశారు. ఇటుక బట్టీల నుంచి ఓవర్‌లోడ్‌తో లారీలు వెళ్లడంతో రోడ్డు గుంతల మయంగా మారిందని ప్రజలు ఆరోపించారు. అధికారులు తక్షణమే రోడ్డును పరిశీలించి యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.